క్లుప్తంగా

పనులు త్వరగా పూర్తి చేయాలి



గంగారం: అమ్మ ఆదర్శ పాఠశాల పనులను త్వరగా పూర్తిచేయాలని జిల్లా ఏఎంఓ అజాద్, ఎంఈఓ శ్రీదేవి అన్నారు. మండలంలోని జంగాలపల్లి, కోయగుంపు, బావురుగొండ, వెంకమ్మగుంపు, పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పూర్తి కావడంతో వారిని అభినందించారు.మొత్తం పాఠశాలలో గడువులోపు పనులను పూర్తి చేయాల్సిన బాధ్యత వీఓ అధ్యక్షులదే అన్నారు. త్వరితగతిన పనులను పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్లానింగ్ కోఆర్డినేటర్, పూర్ణచందర్, సుధాకర్, ఎంఎన్ఓ నర్సింహారావు, ఏఈ శోభన్, సీఆర్పీ గిరిబాబు, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరా పునరుద్ధరణ

నెహ్రూసెంటర్: జిల్లా కేంద్రంలోని శివాలయం రోడ్డులో శనివారం రాత్రి 250 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ కలిపోయింది. సుమారు 300 ఇళ్లకు విద్యుత్ సరఫరా నిలిచిపోగా విద్యుత్ శాఖ అధికారులు స్పందించారు. అర్ధరాత్రి సుమారు రెండు గంటలపాటు శ్రమించి విద్యుత్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకున్నారు. ఈసందర్భంగా విద్యుత్‌శాఖ డీఈ పి.విజయ్ మాట్లాడుతూ.. విద్యుత్ నిరంతరాయంగా అందించేందుకు విద్యుత్‌శాఖ సిబ్బంది, అధికారులు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటారని, విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు వచ్చిన అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అర్ధరాత్రి విద్యుత్ పునరుద్ధరణకు కృషి చేసిన అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలిపారు.

ఉపాధ్యాయుడికి సన్మానం

కురవి: మండలంలోని నేరడ శివారు కాకుల బోడు తండా జీపీలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు రాజేందర్‌ను ఆదివారం తండాలో బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పులి దేవేందర్ ముదిరాజ్, దండు చిరంజీవి ముదిరాజ్‌లు సన్మానించారు. తండాలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న రాజేందర్ స్కూల్ విద్యార్థులు ఏకలవ్య గురుకుల ఎంట్రన్స్ ఫలితాల్లో ఇద్దరు విద్యార్థులకు సీట్లు వచ్చేలా కృషి చేయడంతో సన్మానించినట్లు వారు వివరించారు. ఉపాధ్యాయుడిని ప్రోత్సహిస్తున్న స్కూల్ కమిటీ చైర్మన్ వాల్యకు కృతజ్ఞతలు తెలిపారు.

6న వాహనాల సామగ్రి వేలం

మహబూబాబాద్ రూరల్: జిల్లా పోలీస్ కార్యాలయంలో గుర్తు తెలియని వాహనాల టైర్లు, బ్యాటరీలు, విడి సామగ్రికి ఈనెల 6వ తేదీన వేలంపాట నిర్వహిస్తామని జిల్లా పోలీస్ కార్యాలయంలోని మోటారు ట్రాన్స్ పోర్టు విభాగం ఆర్ఐ బి.సోములునాయక్ ఆదివారం తెలిపారు. ఆసక్తి కలిగిన వారు వేలంపాటలో పాల్గొనాలన్నారు. వివరాల కోసం జిల్లా పోలీస్ ఎంటీఓ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

ఆర్థికసాయం



మహబూబాబాద్ రూరల్: పట్టణానికి చెందిన పేద ఆర్యవైశ్య వృద్ధురాలు పల్లపోతు సీతమ్మ ఇంటి నిర్మాణానికిగాను వాసవీ క్లబ్ జిల్లా వైస్ గవర్నర్ వేమిశెట్టి కిషోర్ కుమార్ రూ.10,116 ఆర్థికసాయంగా అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు సోమ రజనీకుమార్, ప్రధాన కార్యదర్శి సోమ రాధాకృష్ణ, సీతమ్మ ఇంటి నిర్మాణ కమిటీ సభ్యులు జంగాల వెంకట్, సోమ శ్రీనివాస్, రంగ నరసింహారావు, బోనగిరి వేణుగోపాల్ పాల్గొన్నారు.

గుట్కాలను నిషేధించాలి

తొర్రూరు: ప్రజల ఆరోగ్యాన్ని హరిస్తున్న గుట్కాలను నిషేధించాలని పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు అనిల్ అన్నారు. పీవైఎల్ ఆధ్వర్యంలో శనివారం డివిజన్ కేంద్రంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. అనిల్ మాట్లాడుతూ గుట్కా, పాన్ మసాలాలతో యువత ఆరోగ్యం పాడవుతుందన్నారు. ఆదాయం కోసం యువత ప్రాణాలతో ప్రభుత్వాలు చెలగాటమాడుతున్నాయన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రంగయ్య, నాయకులు ప్రవీణ్, మధు, సంతోష్ పాల్గొన్నారు.

ప్రశంస పత్రం అందజేత

పాలకుర్తి: పాలకుర్తిలో విద్యుత్ శాఖలో పనిచేస్తున్న జూనియర్ లైన్‌మన్ తాళ్ల రామకృష్ణ ఉత్తమ సేవలందించినందుకు వరంగల్‌లో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాల్లో సీఎండీ వరుణ్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నాడు. ఎస్ఈ వేణుమాధవ్, డీఈ హుస్సేన్ నాయక్, ఏఈ రణధీర్‌లు రామకృష్ణకు అభినందనలు తెలిపారు.

తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

జిల్లా వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండాను ఎగురవేశారు. తెలంగాణ అమరవీరుల విగ్రహాలకు, చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ ఉద్యమకారులను సన్మానించారు. పలువురు మాట్లాడుతూ.. ఎందరో బలిదానాలు చేస్తేనే తెలంగాణ రాష్ట్రం వచ్చిందన్నారు. వేడుకల్లో నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యమకారులు, యువకులు పాల్గొన్నారు. - సాక్షి నెట్‌వర్క్

మహబూబాబాద్: మున్సిపాలిటీ కార్యాలయంలో..



డోర్నకల్‌లో..



నెహ్రూసెంటర్: జెండా ఎగురవేస్తున్న నాయకులు



మహబూబాబాద్ రూరల్: వ్యవసాయ మార్కెట్‌లో..





తొర్రూరు: మండల పరిషత్ కార్యాలయంలో..



చిన్నగూడూరు: దాశరథి విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు



చిన్నగూడూరు: జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తున్న ఉపాధ్యాయులు



మహబూబాబాద్ రూరల్: జెండాకు వందనం చేస్తున్న బలరాంనాయక్, తదితరులు



గార్ల: తహసీల్దార్ కార్యాలయంలో..



మహబూబాబాద్: టీఎన్జీవోస్ కార్యాలయంలో..



కేసముద్రం: వ్యవసాయ మార్కెట్‌లో..



కురవి: ఎంపీడీఓ కార్యాలయంలో..



పెద్దవంగరలో..



నెల్లికుదురు: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..



నర్సింహులపేట: పీఏసీఎస్ కార్యాలయం వద్ద..



కొత్తగూడ: జెండా వందనం చేస్తున్న తహసీల్దార్



బయ్యారంలో..



గూడూరు: తహసీల్దార్ కార్యాలయంలో..



మహబూబాబాద్ అర్బన్: జెండా వందనం చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ బిందు



మరిపెడ: జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్



దంతాలపల్లి: జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్



గంగారంలో..

అక్రమంగా చెరువు మట్టి తరలింపు

డోర్నకల్: మండలంలోని తొడేళ్లగడెం గ్రామపంచాయతీ పరిధిలోని శంకరమ్మకుంట నుంచి కొంత మంది వ్యక్తులు ఎలాంటి అనుమతులు లేకుండా రెండురోజులుగా మట్టిని తరలిస్తున్నారు. రెండు జేసీబీ వాహనాలతో చెరువులో మట్టిని పదుల సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారు. రైతుల వ్యవసాయ భూములకు మట్టి తరలింపు పేరుతో ఇతర అవసరాలకు మట్టిని తరలిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. మట్టి తరలింపును ఇరిగేషన్ డీఈ భద్రు దృష్టికి తీసుకెళ్లగా ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని తెలిపారు. మండలంలోని పలు గ్రామాల్లో రాత్రి వేళల్లో చెరువు మట్టిని అక్రమంగా తరలిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.



ట్రాక్టర్లలో మట్టి తరలిస్తున్న దృశ్యం

రేషన్ డీలర్ల నూతన కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన కమిటీ సభ్యులు

మరిపెడ రూరల్: మండలంలోని రేషన్ డీలర్ల నూతన కమిటీ కమిటీని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మండలంలోని అబ్బాయిపాలెం గ్రామానికి చెందిన అనంతగిరి వెంకన్న, ఉపాధ్యక్షుడిగా భూక్య వెంకన్న, కార్యదర్శిగా గంధం భద్రయ్య, కోశాధికారిగా వీరగాని ఉపేందర్, గౌరవ సలహాదారులుగా టి.ఉపేందర్, అబీబుద్దీన్, భూక్య శ్రీనివాస్, గుగులోతు వసంత, చందా వెంకన్న, కార్యవర్గ సభ్యులుగా భద్రు, గంధసిరి ఉపేందర్, గోపగాని హిమబిందు, టి.సంతోష్‌లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం నూతన కార్యవర్గం తహసీల్దార్ సైదులును మర్యాదపూర్వకంగా కలిశారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి

తొర్రూరు: ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ మురళీధర్ తెలిపారు. స్థానికులు పారుపల్లి అప్పయ్య 20వ వర్ధంతిని పురస్కరించుకుని ఫార్మసిస్టు పారుపల్లి మహేష్ ఆధ్వర్యంలో ఆదివారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. మురళీధర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం పెంచేలా వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. సామాజిక సేవా కార్యక్రమాలతోనే జీవితానికి సార్థకత లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ మీరాజ్, డాక్టర్ జ్యలిత, నందన, తదితరులు పాల్గొన్నారు.



రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న మురళీధర్

బాధిత కుటుంబాలకు పరామర్శ

తొర్రూరు రూరల్: మండలంలోని వెలికట్టెలో మాజీ ఎంపీటీసీ బత్తుల మల్లమ్మ మృతి చెందగా ఆమె చిత్రపటానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు సోమేశ్వరరావు, రాములు, పుష్పలీల, దేవేందర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

బలరాంనాయక్ పరామర్శ..

కేసముద్రం: కేసముద్రంవిలేజ్‌కి చెందిన వేముల సత్తిరెడ్డి(71) అనారోగ్యంతో శనివారం రాత్రి మృతి చెందాడు. ఈ మేరకు మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాంనాయక్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అదేవిధంగా ఇదే గ్రామానికి చెందిన చిలుముల నర్సమ్మ(90) అనే వృద్ధురాలు అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు పోలెపల్లి వెంకట్‌రెడ్డి, కాటం రాంరెడ్డి, సంకెపల్లి నారాయణరెడ్డి పాల్గొన్నారు.

రెడ్యానాయక్ పరామర్శ..

మరిపెడ రూరల్: మండలం చిల్లంచర్ల గ్రామానికి చెందిన దుస్సా వెంకన్న, అదేవిధంగా ఉంగ్రాల చిరంజీవి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట మరిపెడ వైస్ ఎంపీపీ గాదె అశోక్‌రెడ్డి, జయపాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, అశోక్, ధనుంజయ, లక్ష్మీనర్సింహా, సుధాకర్‌రెడ్డి, వెంకన్న ఉన్నారు.

త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారం

మహబూబాబాద్ రూరల్: మాధవుడు ప్రబోధించిన గీతజ్ఞానమే త్రైతసిద్ధాంతమని త్రైత సిద్ధాంతం, ప్రబోధసేవాసమితి, ఇందూ జ్ఞాన వేదిక జిల్లా కమిటీ అధ్యక్షురాలు కృష్ణవేణి అన్నారు. మహబూబాబాద్ మండలంలోని కంబాలపల్లి గ్రామంలో త్రైత సిద్ధాంతం, ప్రబోధ సేవాసమితి, ఇందూ జ్ఞాన వేదిక కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు రజిత, వీరస్వామి, లలిత, పాపక్క, సుష్మ, హేమలత, శ్రీలత, సంయుక్త, సుమ, ధన్విక పాల్గొన్నారు.

అభయాంజనేయ స్వామికి అభిషేకం

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని శివాలయంలో అభయాంజనేయ స్వామివారికి పంచామృతాలతో అభిషేకం, సహస్ర కలశపూజ, నూతన వస్త్రాలంకరణ, పుష్పాలంకరణ, మంత్రపుష్పం పూజలు ఆదివారం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో జంగాల సత్యవతి, ప్రతాపని సత్యనారాయణ, పుప్పాల రాజశేఖర్, ఏచూరు నరసింహారావు పాల్గొన్నారు.

వేడుకలకు కార్యదర్శి డుమ్మా

దంతాలపల్లి: ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ఆదేశాలు జారి చేసింది. కాని మండల కేంద్రంలోని మేజర్ పంచాయతీ కార్యదర్శి అందుకు విరుద్ధంగా రాష్ట్ర అవతరణ దినోత్సవానికి డుమ్మా కొట్టడడంతో గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎలాంటి ఏర్పాట్లు చేయలేదు. చేసేదేమి లేక ప్రత్యేక అధికారి తూతూమంత్రంగా జెండా ఎగురవేశారు.

పాలాభిషేకం

గార్ల: తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన శ్రీమతి సోనియా గాంధీ చిత్రపటానికి ఆదివారం గార్లలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు దనియాకుల రామారావు, జెడ్పీటీసీ జాటోత్ ఝాన్సీలక్ష్మి, పీఏసీఎస్ డైరెక్టర్ శీలంశెట్టి ప్రవీణ్‌నాయుడు, ఎంపీటీసీ రాజకుమారి, సుందర్, సురేష్, కడియం వెంకన్న, పాలేరు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు ఘన సన్మానం

కురవి: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన ఉద్యమకారులకు సీపీఐ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. తెలంగాణ కోసం అనేక రూపాల్లో ఉద్యమాన్ని ముందుకు నడిపించిన మండల జేఏసీ కన్వీనర్, న్యాయవాది మేక సురేష్‌రెడ్డి, మండల కోకన్వీనర్ డాక్టర్ ఆర్.శ్రీనివాస్, జేఏసీ నాయకుడు బుక్క నాగరాజులను సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి, మండల కార్యదర్శి కరణం రాజన్నలతోపాటు నాయకులు శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, వెంకన్న, సమ్మయ్య, తురక రమేష్, దొంతు రామూర్తి, బస్వ కొమురయ్య, బొల్లం ఉప్పలయ్య, అనిల్ పాల్గొన్నారు.



సన్మానిస్తున్న నాయకులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కేసముద్రం: సమ్మేళనంలో పాల్గొన్న 2004-05 బ్యాచ్ విద్యార్థులు



కేసముద్రంలో..



తొర్రూరు రూరల్: గురువును సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

కేసముద్రం: మండల కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో కేసముద్రంస్టేషన్ జెడ్పీహైస్కూల్‌కి చెందిన 2004-05 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. గురువులు దుర్గాప్రసాద్, ఉప్పలవీరయ్య, రామానుజాచారి, వెంకటయ్య, రాజవీరు, వెంకటేశ్వర్లు, లక్ష్మారెడ్డి, సాయిలు, బండారు మధులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పల్లవి, రమేష్, ప్రవీణ్, అక్బర్, రాజు, యాకయ్య పాల్గొన్నారు. కేసముద్రం విలేజిలోని శ్రీవివేకావర్ధిని హైస్కూల్‌లో 25 ఏళ్ల క్రితం చదువుకున్న విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు.

తొర్రూరు రూరల్: మండలంలోని గుర్తూరు హైస్కూల్‌కు చెందిన 1986-87 సంవత్సరం పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఘనంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. నాటి గురువు గడల యాకయ్యను సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రేగురు వెంకన్న, గుమ్మడవెల్లి మనోహర్, మేరుగు మల్లేశం గౌడ్, కూరపాటి శ్రీనాథ్, లభిశెట్టి రవీందర్, పంజాల అశోక్, ఉమ్మ గాని సంపత్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి



కొత్తగూడ: ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని జిల్లా ఏఎంఓ అజాద్ చంద్రశేఖర్ సూచించారు. ఆదివారం మండలకేంద్రంలోని రైతువేదికలో జరిగిన బడిబాట అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. అన్నిగ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలన్నారు. నాణ్యమైన విద్య అందుతుందని తల్లితండ్రులకు బరోసా కల్పించాలని ఉపాధ్యాయులు, స్వయం సహాయక సంఘాల సభ్యులకు సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ రవీంద్రప్రసాద్ ఎంఈఓ శ్రీదేవి, ఏపీఎం గుళ్లెపెల్లి శ్రీనివాస్, గుమ్మడి లక్ష్మనారాయణ, తదితరులు పాల్గొన్నారు.